ప్రజాశక్తి
గురువారం 13 నవంబర్ 2025
5
అల్లూరి సీతారామరాజు

వికలాంగ పింఛన్ మంజూరు చేయరూ...

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:- మండలంలోని కొర్ర పంచాయతీ పెదపాడు గ్రామంలోని వంతల లలిత (5) జీపీఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతుంది. వికలాంగ ఫించన్ కోసం గత రెండేళ్ల క్రితం సచివాలయంలో దరఖాస్తు చేసుకుంది. ఇప్పటి వరకు ఫించన్ మంజూరు కాలేదు. దీంతో, ఫించన్ కోసం కాళ్లరిగేలా సచివాలయం చుట్టూ తిరుగుతున్నా మంజూరు కాలేదని చిన్నారి తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము నిరుపేద కుటుంనానికి చెందిన వారమని, ఫించన్ మంజూరైతే కొంత ఆర్థికంగా భరోసా వస్తుందన్నారు. అధికారులు స్పందించి పెన్షన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తండ్రి కోరుతున్నారు.

వసతి గృహాల్లో సమస్యలపై ధర్నా

ధర్నా చేపడుతున్న నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు:మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మహిళ వసతి గృహం, బాలురు వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ధర్నా చేసారు. ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, కార్యదర్శి నరసయ్య, మండల కమిటీ సభ్యులు పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షు కార్యదర్శులు ఎం ఎం శ్రీను, కె నర్సయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం జూనియర్ కాలేజీ హాస్టల్లో మంచి నీరు, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, ప్రహరి గోడ వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. మహిళ హాస్టల్లో నైట్ వాచ్మెన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పవన్ చంద్, కార్యదర్శి భాస్కర్, మండల కన్వీనర్ మమిత, కో కన్వీనర్ ప్రియలు ఎంపీడీవోతో మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం లేదని వివరించారు. పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాలలో హెల్త్ వాలంటీర్లను నియమించి, హాస్టల్లో నైట్ వాచ్మెన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో వార్డెన్ రాత్రి వేళలో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా వసతి గృహంలో రన్నింగ్ వాటర్, మరుగుదొడ్లు చాలలేదన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ కె ధర్మారావుకు విద్యార్థులు అందించారు. ఎంపీడీఓ సాను కూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం కొరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు రామదాసు, ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు శ్రావణి, జ్యోతి, విష్ణు, జోసెఫ్, అనిల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి సౌకర్యం లేక..

మృతదేహాన్ని తరలించేందుకు అవస్థలు

పజాశక్తి ముంచింగి పుట్టు :: మండల కేంద్రంలోని దుర్గావీధిలో నివాసం ఉంటున్న 15 కుటుంబాల వారికి రాకపోకలకు రహదారి కల్పించాలని బుధవారం మృతి చెందిన కమలమ్మ మృతదేహంతో వినూత్న నిరసన తెలుపుతూ ప్రభుత్వాన్ని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు వేడుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పి పులిరాజు, పద్మ, కే సతీష్, అనిల్ గ్రామస్తులు జగదంబ, వెంకటరమణ, ధనుర్జాయ్ మాట్లాడుతూ, అత్యవసర వైద్య సేవలకై డోలి మోతే శరణ్యం మౌతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కార్యాలయం ప్రాంగణ వీధిలోని నివాసముంటున్న పండ సూరిబాబు అత్త సోనియా కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజాము మృతి చెందింది. మృతదేహం తరలించడానికి రహదారి లేదని నిరసన తెలిపారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతదేహాన్ని తరలిస్తున్న కుటుంబ సభ్యులు

సిపిఎం మండల కార్యదర్శిగా చిట్టిబాబు ఎన్నిక

ప్రజాశక్తి -పాడేరు: సిపిఎం మండలకార్యదర్శిగా సోమేలి చిట్టిబాబు ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.బి పోతురాజు సమక్షంలో పాడేరు మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. పార్టీ మండల నాయకత్వం కామ్రేడ్ సోమేలి చిట్టిబాబు కు బాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ మండల కార్యదర్శిగా ఉన్న ఎల్. సుందరరావు ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.లక్కు బలపరించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

ఆదివాసీ, రైతులు, కార్మికుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. మునుపటి మండల కార్యదర్శి ఎస్. సందర రావు వ్యక్తిగత కారణాలతో ఈ బాధ్యత నుంచి తప్పుకున్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల ఉద్యమం లో చిట్టిబాబు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. లక్కు, సుందర్రావు, దాస్, కుమారి, సత్యనారాయణ, మర్రి చిట్టిబాబు, బొజ్జన్న, శ్రీను పాల్గొన్నారు .

కరాటే శిక్షణకు హాజరైన విద్యార్థినులు

కరాటే శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-హుకుంపేట: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో కరాటే శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షణా ఉత్సవంలో భాగంగా, అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ సహకారంతో ప్రారంభమైంది. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ రవి, లక్ష్మి సామ్రాజ్యం ఫౌండర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా తైక్వాండో జాయింట్ సెక్రటరీ కె. సూర్యారావు, టి. చిట్టిబాబు మాట్లాడుతూ, ఇప్పటి కాలంలో విద్యతో పాటు ఆత్మరక్షణ కూడా అత్యంత అవసరం అన్నారు. కరాటే శిక్షణ ద్వారా బాలికలు భయపడకుండా ధైర్యంగా ఎదుగుతారన్నారు. ఈ శిక్షణ విద్యార్థినుల శారీరక దృఢత్వాన్ని, మానసిక బలాన్ని పెంపొందించడమే కాకుండా, సామాజిక జీవితంలో ధైర్యంగా ముందుకు సాగేలా చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, హుకుంపేట మండల తైక్వాండో కోచ్‌లు టి.గోపాల్‌రావు, బి.అప్పన్న బాబు, రుద్రమదేవి అకాడమీ కోఆర్డినేటర్ ఎస్. రాజేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ గృహాల బిల్లులపై వినతి

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: అరకులోయ మండలం కొత్తబల్లుగూడ పంచాయతీ సిమిలిగూడ గ్రామంలో పీఎం జన్ మన్ గృహాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఐటిడిఏ పీఓ తిరుమణి శ్రీ పూజకు పివిటిజి సేవ సంఘం ఆధ్వర్యంలో జాయింట్ ఇల్లులకు బిల్లులు చెల్లించాలని బుధవారం వినతిపత్రం అందజేశారు. పీఎం జన్‌మన్ పథకంలో చాలా మంది లబ్ధిదారులు స్థలం కొరత కారణంగా జాయింట్ ఇళ్లు నిర్మాణం చేపట్టారని వివరించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఈ జాయింట్ ఇళ్లకు సంబంధించిన బిల్లులు జారీ చేయడానికి నిరాకరిస్తున్నారని లబ్ధిదారులు పీఓ దృష్టికి తీసుకెళ్లారు. కొంతమంది తమ సొంత డబ్బులతోనే ఇల్లులు నిర్మించుకుంటున్నారని, బిల్లు మాత్రం మంజూరు చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పివిటిజి సేవ సంఘం అధ్యక్షులు స్వాభి రామచందర్, ట్రెజరర్ కిల్లో ప్రసాద్, సభ్యులు పాంగి కృష్ణమూర్తి, కిల్లో రాంబాబు, కిన్నంగి అజయ్ కాంత్, పూజారి అర్జున్, కే. ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం నేతలు

వచ్చే నెల నుంచి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:హిందీ భాషా పట్ల అభిరుచి పెంచేందుకు హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ నుంచి జనవరి వరకు పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులను నిర్వహించనున్నట్లు హిందీ సేవా సధన్ వ్యవస్థాపకులు వల్లి ,హిందీ భాష ఐటిడిఏ ప్రచార కన్వీనర్ ఎస్ సూరిబాబు తెలిపారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, డిసెంబర్ 8న పాఠశాల స్థాయి పరీక్ష నిర్వహించడంతో పాటు జనవరి 4న జిల్లాస్థాయి పరీక్ష నిర్వహించ నున్నామన్నారు. జనవరి 10 నుండి 20 మధ్య మెడల్స్ బహూకరణ చేయడం జరుగుతుందని, ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు సన్మాన చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ హిందీ సిలబస్ ,సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా వేరువేరుగా 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు రాష్ట్రస్థాయి హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు మెడల్స్ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫోన్: 8919917096 ను సంప్రదించాలని వారు కోరారు..

బాలల దినోత్సవం రోజున పరీక్షల నిర్వహణ తగదు

గిరి బాల నేస్తం జిల్లా కన్వీనర్ వివి జయ

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:బాలల దినోత్సవం రోజున పరీక్షలు పెట్టడం సరికాదని గిరి బాల నేస్తం జిల్లా కన్వీనర్ వివి జయ అన్నారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, బాలల దినోత్సవం అనేది పిల్లల హక్కులను కాపాడుతూ, వారి సృజనాత్మకతను, చైతన్యాన్ని గుర్తించే రోజన్నారు. పిల్లలలో సామాజిక అవగాహన, సజనాత్మకత, సాంస్కృతిక వ్యక్తీకరణను ప్రోత్సహించే రోజు పరీక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రత్యేక దినాన పాఠశాలల్లో ఎస్ఎ-1 పరీక్షలు నిర్వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించి, బాలల దినోత్సవం నాడు పరీక్షలను రద్దు చేసి, పాఠశాలల్లో సామూహిక కార్యక్రమాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-చింతపల్లి:మండలం పరిధిలో తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అకస్మికంగా తనిఖి చేసినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్ తెలిపారు. సాధారణ పర్యటనలో భాగంగా బుధవారం ఆయన తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందుగా అటెండెన్స్ ను, మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు.తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వార్డులను, ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. పి.హెచ్.సి పరిధి గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనలు, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు.కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణి స్త్రీలను వారం రోజులముందుగా గర్భిణిల వసతి గృహంనకు తరలించి సుఖప్రసవాలు జరుగునట్టు చర్యలు తీసుకోవాలన్నారు.తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు పౌష్టికాహారం గూర్చి అవగాహన కల్పించాలన్నారు. ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎం హెచ్ఒ

కార్మికులు భవిష్యత్ పోరాటానికి సిద్ధం కావాలి

సిఐటియు 6వ మండల మహాసభలో జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ

సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా నాయకులు

ప్రజాశక్తి- మారేడుమిల్లి : కార్మిక చట్టాల పటిష్ట అమలుకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ పిలుపునిచ్చారు. సిఐటియు ఆరో మండల మహాసభ బుధవారం కోర లాలీబాయ్ అధ్యక్షతన రైతుభరోసా కేంద్రం వద్ద నిర్వహించారు. సీనియర్ నాయకురాలు మేరీమణి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ, ఉపాధ్యక్షులు కంభం శాంతిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల చాలా నిర్లక్ష్యధోరణితో ఉన్నాయని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నాయని, కనీసం ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే బీమా సౌకర్యం కూడా కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. కావున కార్మికులందరూ సంఘటితమై పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శాంతిరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులు బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతోందని ఆయన విమర్శించారు. కార్మికులకు రక్షణ, ఉద్యోగ భద్రత కల్పించకుండా పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేయటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ మహాసభలో నూతన సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ఈతపల్లి, సత్యనారాయణరెడ్డి, కో కన్వీనర్‌గా బట్ట లచ్చిరెడ్డిని వీరితోపాటు మరో 25 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు తీగల శ్రీనివాస్ అంగన్వాడీ యూనియన్, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూలు శానిటేషన్ కార్మికులు, వెలుగు యానిమేటర్స్ భవన నిర్మాణ రంగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభకు హాజరైన ఆశ, అంగన్‌వాడీ, వెలుగు యానిమేటర్స్ తదితరులు

మండల కన్వీనర్‌గా ఈతపల్లి సత్యనారాయణరెడ్డి, కో కన్వీనర్‌గా బట్ట లచ్చిరెడ్డి

మండల కేంద్రం ఏర్పాటుకు జనసేన మద్దతు

ప్రజాశక్తి-సీలేరు: దారకొండ మండల కేంద్రం ఏర్పాటుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉందని ఈ విషయాన్ని జనసేన పార్టీ పాడేరుఇన్‌చార్జి గంగులయ్య ద్వారా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్తామని జనసేన అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్ల వీరవెంకట్ వెల్లడించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీలేరు దుప్పిలివాడ దారకొండ గుమ్మిరేవులు పంచాయతీ పరిధి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో బుధవారం మండల సాధన కమిటీ నాయకులు ఆహ్వానం మేరకు దారకొండలో సమావేశం నిర్వహించామని తెలిపారు. ఇప్పటికే జనసేన పార్టీ పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్‌కు మండల కేంద్రం ఏర్పాటు చేయాలని ఇంతకుముందే లేఖలు అందజేశారని, రాష్ట్రశిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి కూడా వినతిపత్రం అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భక్తుల మార్కు, జనసేన పార్టీ క్రియా వాలంటరీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దారకొండలో మాట్లాడుతున్న గొర్ల వీర వెంకట్

మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: మండలం లోని కొండపల్లి పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కుంజం సూరిబాబు (45) బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో మృతుడు కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని ఎపిఒ శ్రీనివాసరావు అన్నారు. సూరిబాబు మృతికి ఎపిఒ శ్రీనివాసు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సానుభూతి తెలిపారు. ఎపిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ.ఉపాధి హామీ పథకం ద్వారా వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషి యా త్వరితగతిన అందించడం జరుగుతుందన్నారు.

దగ్ధమవుతున్న ఇల్లు

తాటాకు ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: మిరియాల వీధి గ్రామానికి చెందిన కుంజం సత్యవతి భర్త పెద్దకాపు (58) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. అంత్యక్రియలు పూర్తయిన తరువాత అదేరోజు తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. దాంతో సత్యవతి ఇంట్లో వస్తువుల న్నీ దగ్ధమయ్యాయి. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సత్యవతి ఆర్థికంగా నష్టపోయిందని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రభుత్వం తరపున 25 కేజీల బియ్యం, పంచదార, నూనె, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. ఎంపిటిసి మాణిక్యం, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు కాంప్లెక్స్‌లో పర్యటించిన హైడల్ డైరెక్టర్లు

ప్రజాశక్తి- మోతుగూడెం: చింతూరు మండలం, మోతుగూడెంలో ఉన్న ఎపి జెన్కో సీలేరు కాంప్లెక్స్‌లో విజయవాడ విద్యుత్ సౌదా హైడల్ డైరెక్టర్ ఇంచార్జ్ డైరెక్టర్ ఫైనాన్స్ సృజయ్‌కుమార్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీలేరు కాంప్లెక్స్‌లోని పోల్లూరు, జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి, ఎపి జెన్కో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 230 మెగావాట్ల 5, 6 యూనిట్ల జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. 5,6 యూనిట్ల పనులకు సంబంధించి ఓవల్ ఆఫీస్‌కన్స్ట్రక్షన్ పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐదు ఆరు యూనిట్ల పెన్ స్టాక్ పైప్‌లైన్ పనులను పరిశీలించి, సివిల్ వర్క్ పనుల గురించి ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణని అడిగి తెలుసుకున్నారు. ఐదు ఆరు యూనిట్లకు సంబంధించి సివిల్ , మెకానికల్ పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయని, సాధ్యమైనంత తొందరగా పనులను పూర్తి చేసి ఇప్పుడున్న 460 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి తోడు మరో 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మొత్తంగా 690 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఈ జలవిద్యుత్ కేంద్రం నుంచి ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు.అనంతరం ఎత్తిపోతల పనులకు సంబంధిం చి అప్పర్ సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి బయలుదేరారు.ఈ కార్యక్రమం లో (పి రవీందర్ రెడ్డి చీఫ్ ఇంజనీర్ సిఇ సివిల్ హైడల్ విజయవాడ)(టియుఎన్ శ్రీనివాస్ ఎస్సీ హైడల్ ఎం) (శ్రీనివాసరెడ్డి ఎస్సీ సివిల్ హైడెల్ విజయవాడ) ఆయన వెంట సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వెంకట రాజారావు, ఎస్సీ చిన్నకామేశ్వరరావు, టెక్నికల్ డిఇ వరప్రసాద్, సివిల్ ఎస్సీ చంద్రశేఖర్‌రెడ్డి, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశ్రీనివాస్, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వరప్రసాద్ సివిల్, ఏడిఇలు కొండబాబు, నరసింహులు అసిస్టెంట్ ఇంజనీర్లు పవన్ విజయ్ పాల్గొన్నారు

టిడిపి అనుబంధ కమిటీలు ఏకగ్రీవం

ప్రజాశక్తి -రాజవొమ్మంగి: మండలంలోని టిడిపి అనుబంధ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు బుధవారం తెలిపారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహం ఆవరణలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావ్, టిడిపి సీనియర్ నాయకులు ప్రజాప్రతిని ధులు, తదితరులు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండల టిడిపి కుటుంబ సభ్యులు సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులుగా గొల్లపూడి పెద్దిరాజు, ఉపాధ్యక్షులుగా జెట్టి మధు శేఖర్, సూరిశెట్టి సురేష్, ప్రధాన కార్యదర్శిగా వాసం శెట్టి గంగాధర్, తెలుగు యువత అధ్యక్షులుగా బారంగి అనుదీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరికొన్ని అనుబంధ కమిటీలు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పెద్దిరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిడి రుక్మాండయ్య

అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-అడ్డతీగల: అడ్డతీగల పంచాయతీ అనిగేరులో అంగన్వాడీ కేంద్రాన్ని రంపచోడవరం డిడి రుక్మాండయ్య బుధఆరం సందర్శించారు. ఆ సమయంలో 3 - 6 సంవత్సరాల లోపు పిల్లలు 12 మంది, గర్భిణులు 3, బాలింతలు ఒక్కరు ఉన్నారు. అంగన్వాడీ కేంద్రంలో బియ్యం, ఆయిల్, కందిపప్పు, గుడ్లు స్టాక్‌ను, స్టాక్ రిజిస్టర్‌తో పరిశీలించారు. సదరు అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా మంజూరైన టాయిలెట్స్ పూర్తి కాలేదు. తహశీల్దార్ దొరకయ్య, విద్యాశాఖాధికారి శ్రీనివాస్, ఎంపిడిఒ కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి, అంగన్‌వాడి టీచర్ సుభద్ర, హెల్పర్ సీతమ్మ పాల్గొన్నారు.

పాఠశాలను పున: ప్రారంభించాలని వినతి

ప్రజాశక్తి- అడ్డతీగల: స్థానిక మండల కేంద్రం అడ్డతీగల పంచాయతీ అనిగేరులో గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీపీ స్కూల్ మూసివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పలుమార్లు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా తాత్కాలిక పద్ధతిలో 32 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులను డిప్టేషన్‌పై వేశారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో కమ్యూనిటీ హాల్లో పాఠశాలను పున: ప్రారంభించడం జరిగింది. గ్రామస్తులందరూ ఏకస్తులై నూతన పాఠశాల భవనం కావాలని ప్రత్యేకాధికారి రుక్మండయ్య దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల నైపుణ్యాలను మధ్యాహ్న భోజన పథకం పనితీరు, ఉపాధ్యాయుల పనితీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు, నాలుగు ,ఐదు తరగతి విద్యార్థులను దగ్గర్లో ఉన్న ఆశ్రమ హైస్కూల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. గ్రామస్తులు ఈ పాఠశాలను గతంలో విద్యార్థుల సంఖ్య లేని కారణంగా మూసివేయడం జరిగినది ఇప్పుడు తిరిగి పున:ప్రారంభించవలసిందిగా వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీడీవో కుమార్, తహసిల్దార్, సర్పంచ్ పప్పుల చిట్టమ్మ తదితరులు హాజరైనారు.

ప్రత్యేకాధికారికి విన్నవిస్తున్న గ్రామస్తులు

గిరిజన మహిళ లక్ష్మికి సన్మానం

లక్ష్మిని సత్కరిస్తున్న పోస్టల్ అధికారులు

ప్రజాశక్తి-చింతపల్లి : ఆర్గానిక్ వ్యవసాయంలో ప్రతిభ చూపిన జీకే వీధి మండలం జర్రెల గ్రామానికి చెందిన గిరిజన మహిళ అడపా లక్ష్మిని తపాలా శాఖ ఆధ్వర్యాన చింతపల్లి పోస్టాఫీసులో బుధవారం సన్మానించారు. ఆర్గానిక్ వ్యవసాయంలో ఆమె చూపిన ప్రతిభకుగాను ముప్పవరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని స్వర్ణ భారతి స్టేడియంలో గత నెల 25న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం అవార్డును లక్ష్మికి అందజేశారు. ఈ విషయం తెలిసిన పోస్టల్ సూపరింటెండెంట్ సిహెచ్.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.దివాకర్‌మూర్తి ఆధ్వర్యాన ఈ సన్మానం చేశారు. ఈ సందర్భంగా దివాకర్ మూర్తి మాట్లాడుతూ అతి మారుమూల ప్రాంతానికి చెందిన ఒక సాధారణ గిరిజన మహిళ ఆర్గానిక్ పంటలపై ఆసక్తి చూపి రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందడరో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మేల్ వాచర్ శ్రీనివాస్, ఎస్‌పిఎం డి.మహేష్,, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలు చేయాలి : పిఒ

పరిశీలిస్తున్న ఐటిడిఎ పిఒ శ్రీపూజ

ప్రజాశక్తి-అరకులోయ:అంగన్వాడి కేంద్రాల్లో మెనూ సక్రమంగా అమలు చేసి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ అన్నారు. బుధవారం మండలంలోని సిమిలిగూడ అంగన్వాడి కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు,బరువు, రికార్డు ల నిర్వహణ, మెనూ అమలు సక్రమంగా ఉందో లేదో అన్నది క్షుణంగా తనిఖీ చేసి పరిశీలించారు. అలాగే అంగన్వాడి సెంటర్లో మెనూ సక్రమంగా అందుతుందా లేదన్నది ఓ లబ్ధిదారునికి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు అంకితభావంతో విధులు నిర్వహించాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో కొత్త భల్లుగూడ సర్పంచ్ కొర్ర రాధిక, అరకు లోయ ఐసిడిఎస్ సూపర్వైజర్ రామకష్ణమ్మ, అంగన్వాడి కార్యకర్త వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల మహాసభలు

మండల మహాసభకు హాజరైన ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి-హుకుంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు వసతి గృహాల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ పేర్కొంది. బుధవారం హుకుంపేటలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభలు విజయవంతంగా జరిగాయి. ఈ సమావేశానికి విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా హాజరయ్యారు. మహాసభల్లో ప్రధాన అతిథులుగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను, జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వాలు తగిన హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థినులకు బాత్రూములు, రన్నింగ్ వాటర్, వసతి గదులు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా జి. దేవదాస్, మండల కార్యదర్శిగా పి. రామ్ చరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కన్వీనర్‌లుగా సుహాసిని, కవితలు ఎనికయ్యారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు.

బిర్సాముండాకు ఘననివాళి

అరకులోయలో నివాళులర్పిస్తున్న నేతలు, విద్యార్థులు

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:ఆదివాసీ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వారోత్సవాలు అరకువేలి దండకారణ్య కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన త్యాగాలను స్మరించారు. కళాశాల ప్రిన్సిపాల్ పొట్టంగి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ, బిర్సా ముండా గిరిజనుల హక్కుల కోసం పోరాడారన్నారు. గిరిజనుల సంస్కృతి, ఆత్మగౌరవం కాపాడటానికి ఆయన జీవితాన్ని అర్పించారన్నారు. ఈ ప్రాజెక్టులతో లక్షలది చెట్లను తొలగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బురిడీ దశరథ్, పెసా కమిటీ కార్యదర్శి కిల్లో రామన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: నీరు, అడవి, భూమి కాపాడటమే బిర్సా ముండాకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల కోసం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే అప్పలనాయుడు, గిరిజన సంఘం నాయకులు పి డొంబు, పి మోహన్ దాస్ పాల్గొన్నారు.

చింతపల్లి : గిరిజన ఉద్యమ నేత బిర్సా ముండా జయంతి ఉత్సవాలు చింతపల్లి బాలుర 2వ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొర్ర అర్జున్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, స్వాభిమానం కోసం అహర్నిశలు పోరాడిన మహా వీరుడని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయభారతి, ఎటిడబ్ల్యుఓ నాగలక్ష్మి క్లస్టర్ హెడ్ మాస్టర్ సాగిన వీరన్న పడాల్ నాగలక్ష్మి, బాలికల పాఠశాల హెచ్ఎం బిఎస్ఎస్.రాజు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, మధర్ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్.కృష్ణకాంత్, ప్రిన్సిపాల్ వెంకన్న, అమరావతి కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున, బాలుర 2 పాఠశాల వార్డెన్ గణేష్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

16న బిర్సాముండా విగ్రహావిష్కరణ

కాశీపట్నం: ఈ నెల 16న జాతీయ జన జాతీయ దివస్ సందర్భంగా పాడేరులో స్వాతంత్ర్య వీరుడు, గిరిజన యోధుడు బిర్సా ముండా విగ్రహావిష్కరణ జరుగుతుందని జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, ఎ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరు కానున్నారని తెలిపారు.

న్యుమోనియాపై అవగాహన

అవగాహన ర్యాలీలో డిఎం హెచ్ఒ, తదితరులు

ప్రజాశక్తి-పాడేరు: ప్రజలు న్యుమోనియా పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ న్యుమోనియా దినోత్సవ కార్యక్రమం బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ శీతాకాలంలో ఈ వ్యాధి తీవ్రంగా వ్యాప్తిచెందే అవకాశం ఉందన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. చిన్నారులకు సకాలంలో న్యుమోనియా కేసుల దృష్ట్యా ముందుగానే అవగాహన కలిగి తగు జాగ్రత్త తీసుకున్నట్లయితే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన రోగులను సకాలంలో గుర్తించి చికిత్సలు అందించాలని అన్నారు. జిల్లా 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామ స్థాయి నుండి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో ప్రజలకు, చిన్నారులకు అవగాహన కల్పనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం మినుములూరు పిహెచ్‌సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పాడేరు అంబేద్కర్ కూడలి నుండి ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి . సి హెచ్ కమల కుమారి, జిల్లా స్టాటిస్టికల్ అధికారి జె క్రైలాస్, డి.పి.హెచ్.ఎన్.ఓ భూలోకమ్మ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

తనిఖీలు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -హుకుంపేట: మండల కేంద్రంలోని కొంతిలి జంక్షన్ జాతీయ రహదారిపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఏఎంవీఐ) సి.హెచ్. సాయి రమేష్ నేతృత్వంలో బుధవారం వాహనాల తనిఖీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంవీఐ సాయి రమేష్ మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రాణాలకు ప్రమాదకరమన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పన్ను చలానాలు, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత, రహదారి నియమాల అమలు కోసం రవాణాశాఖ తరఫున ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యుబిఐ రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి -పాడేరు:అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అనేకమంది రక్తహీనతతో బాధపడుతున్నారని గర్భిణులు బాలింతలకు అత్యవసర సమయంలో శస్త్ర చికిత్సలు నిర్వహించడం కోసం రక్తం అవసరం ఉంటుందని తెలిపారు. దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణా నాయక్, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ మాతు నాయుడు, మేనేజర్ భానుచందర్ నారాయణ నాయుడు, బిజినెస్ కరస్పాండెన్స్, రాఘవేంద్ర, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు, కోశాధికారి పి.సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం,రవి,శ్రీనివాస్, ప్రసాద్ నాయుడు,సంజీవరావు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పాడేరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో పిఓ తిరుమణి శ్రీ పూజ ఆర్ఓ ప్లాంట్‌ను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఆరో ప్లాంట్ నీటిని తాగాలని, దీంతో ఆరోగ్యంగా ఉండగలరని తెలియజేశారు.

పిఓ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి గ్రామాలకు వెళ్ళినప్పుడు వేడి చేసిన నీటినే తాగాలని, దీంతో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ వినియోగం గురించి కూడా అవగాహన కలిగి ఉండాలని, బాగా చదువుకొని, కళాశాలకు వారి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని తెలియజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ శ్రీ జితేంద్ర శర్మ మాట్లాడుతూ, అర్హులైన వారికి లోన్స్ ఇస్తామన్నారు.

బండ్లమూడి దళితులపై దాడి దుర్మార్గం : కెవిపిఎస్

ప్రజాశక్తి- గాజువాక : ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో దళితులపై అగ్రవర్ణాల దాడి దుర్మార్గమని కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల సుబ్బన్న గాజువాక డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమాదుల గణేష్ ఖండించారు. మాదిగల పొలంలో అగ్రవర్ణాలకు చెందిన గొర్రెలు మేపడంపై ప్రశ్నించగా, దురుసుగా వ్యవహరించడంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, దళితులను కులంపేరుతో దూషించడంతోపాటు పాశవికంగా దాడి చేయడం సరికాదన్నారు.

బుధవారం కెవిపిఎస్ గాజువాక డివిజన్ కమిటీ అధ్యక్షులు సరోజినమ్మ అధ్యక్షతన సమావేశంలో మాట్లాడుతూ, ఘటనపై కేసు నమోదు చేసినా నిందితులపై చర్యల్లో జాప్యం తగదన్నారు. తక్షణమే తగు నిందితులను అరెస్ట్ చేయడంతోపాటు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మాన్యుయేల్, గాజువాక డివిజన్ ఉపాధ్యక్షులు గొలగాని అప్పారావు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న పోలీసులు

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాలు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: జడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మిర్యాలవీధి గ్రామంలో ప్రమాదశాత్తు జరిగి న అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమై కుటుంబం నిరాశ్రయులుగా మారారు. విషయం తెలుసుకున్న జడ్డంగి ఎస్ఐ చినబాబు, సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శిం చారు. వారికి నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేసారు.

వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి

పేదవాడికి వైద్యవిద్యను దూరం చేసేందుకే ప్రైవేటీకరణ

ప్రజాశక్తి - రంపచోడవరం : పేదవాడికి వైద్యవిద్యను దూరం చేసేందుకే మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసిపి ఎమ్మెల్సీ ఆనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆరోపించారు. రంపచోడవరం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం నియోజకవర్గాల పరిధిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ జరిగితే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

'కోనే ఎలివేటర్ ఇండియా' కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : లిఫ్టులు, ఎస్కలేటర్ల తయారీలో అగ్రగామిగా ఉన్న కోనే ఎలివేటర్ ఇండియా నగరంలోని రామ్‌నగర్, వాల్తేర్ అప్ ల్యాండ్స్‌లోని శ్రీవేంకటాచలనివాస్‌లో ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కోనే ఇండియా అండ్ సౌత్ ఏషియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోస్సేన్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఈ నూతన కార్యాలయం విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కోనే కస్టమర్లకు మెరుగైన సేవలందించడంలో సహాయపడు తుందన్నారు. కోనే ఇండియా అండ్ సౌత్ ఏషియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోస్సేన్ మాట్లాడుతూ, ఈ నూతన కార్యాలయం ఎక్స్‌పీరియన్స్ అండ్ డిస్‌ప్లే కేంద్రంగా కూడా పనిచేస్తుందన్నారు. ఇక్కడ సందర్శకులు తమ తాజా డిజైన్లు, ఆవిష్కరణలు, శక్తి ఆదా లిఫ్ట్ ఎస్కలేటర్ ఉత్పత్తులను చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ డైరెక్టర్ ఎస్.రవీంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

ఎంఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు

కొయ్యూరు: ఇళ్లు ప్రారంభిస్తున్న జిసిసి మాజీ చైర్మన్ ప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: పేదల సొంతింటి కల నిజమైందని ఎంఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. బుధవారం మండలంలోని జడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెంలో బుధవారం పిఎంఎవైజి, పిఎం జన్‌మన్ కింద పూర్తయిన గృహాలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని ప్రారంభించినట్టు రంపచోడవరం ఆర్‌డిఒ అంబేద్కర్ తెలిపారు. సొసైటీ అధ్యక్షులు ముప్పున కేశవ్, ఎపిఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు గంజాల తాతారావ్ మాట్లాడుతూ ఏజెన్సీలో నిరుపేదల సొంతింటి కల కూటమి ప్రభుత్వం నిజం చేసిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపిడిఒ లోకుల యాదగిరిశ్వరరావు, హౌసింగ్ ఎఇ శ్రీకాంత్, బిజెపి మండల అధ్యక్షులు లోసులు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: ప్రజలందరికీ పక్కా ఇళ్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. బుధవారం కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ బచ్చింతలో ఎంపిపి బడుగు రమేశ్, ఎంపిడిఒ జిడివి ప్రసాదరావు, సర్పంచ్ భవానీ, హౌసింగ్ ఎఇ ఉమామహేశ్వరరావుతో కలిసి నూతనంగా నిర్మించిన గృహాలు ప్రారంభించారు. మండలంలో 5 ఇళ్లు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు నాయకులు పాల్గొన్నారు.

రంపచోడవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయడం జరిగిందని రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం చినగెద్దాడలో ముర్ల జ్యోతి భర్త గంగిరెడ్డి పీఎం జన్‌మన్ పథకం ద్వారా పూర్తయిన గహప్రవేశాలకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటిడిఎ పిఒ స్మరణ్‌రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రభుత్వం ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాల్లో 3,344 ఇళ్లు మంజూరు చేసి పూర్తయిన గహాల్లో బుధవారం గృహప్రవేశాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిఒ స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గృహాలులేని నిరుపేదలను గుర్తించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ బోర్డ్ చైర్మన్ షేక్ సుభాని, తహశీల్దార్ బాలాజీ, ఎంపిడిఒ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజఒమ్మంగి : గృహాలు ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ అంబేద్కర్

అరకులోయ రూరల్: మండలంలోని కొత్తబల్లుగూడ పంచాయతీ సిమిలిగూడ గ్రామంలో పిఎం జన్మన్ పథకంలో నిర్మించిన ఇండ్లను పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారి లోకేష్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి, ఎపిఎస్‌ఆర్టిసి చైర్మన్ సియ్యారి దొన్ను దొర, సర్పంచ్ కొర్ర రాధిక ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో శ్రీ పూజ మాట్లాడుతూ, నిర్ణీత సమయంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, కుమార స్వామి, ఎంపీడీఓ లవరాజు, హౌసింగ్ డిఈఈ రాజుబాబు, ఎఇ, వర్క్ ఇన్స్పెక్టర్ కాంతి పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని కోర్ర పెదపాడులో గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని మండల ప్రత్యేకఅధికారి నందు, ఎంపిడిఒ ప్రేమ్ సాగర్, కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడు లేని నిరుపేద పివిటిజి గిరిజనులకు గూడు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో కనీస వేతనాల సంఘం రాష్ట్ర డైరెక్టర్ టి సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షుడు కే ఆనంద్ , పిఎసిఎస్ అధ్యక్షుడు పి సుబ్బారావు,టిఎన్‌టియుసి అరకు పార్లమెంట్ కార్యదర్శి ఎం స్వామి, మాజీ ఎంపీపీ ధన్నీరావు, హౌసింగ్ ఎఇ కృష్ణమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరి, జనసేన ఉమ్మడి విశాఖ జిల్లాకార్యదర్శి లక్ష్మణ్, సర్పంచ్ కొమ్ములు పాల్గొన్నారు.

కాశీపట్నం:అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీలో బెడ్డగుడ గ్రామంలో బురిడి భాగ్యవతి లాజర్ గృహాన్ని జెడ్పిటిసి గంగరాజు, ఎంపీటీసీ సన్యాసినాయుడు, తహసిల్దార్ వీరభద్ర చారి, హౌసింగ్ ఏఈ ఆశిష్ భార్గవ్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ప్రారంభించారు. కూటమి నాయకులు లబ్ధిదారులు హాజరయ్యారు.

ఇంటి తాళాలు అందజేస్తున్న పీఓ, దొన్ను దొర

కాశీపట్నం: లాజర్‌గృహాన్ని ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి గంగరాజు

హుకుంపేట:మండల పరిధిలో మొత్తం 588 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.ఈ. దేవానందం తెలిపారు. ఈ ఇండ్లలో భాగంగా సామూహిక గహప్రవేశ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. దుర్గం పంచాయతీకి చెందిన సంపంగిపుట్టు గ్రామంలో 14 ఇళ్లకు గహప్రవేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లి పంచాయతీ డైరీనగర్‌లో 18 నూతన గృహాల గహప్రవేశాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిపి కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ పాంగి ఊర్మిళ, ఎంపీడీఓ సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు పాంగి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి దక్షిణ క్లస్టర్ ఇన్‌ఛార్జి,

వార్డు అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : టిడిపి దక్షిణ నియోజవర్గం వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి, వార్డు అధ్యక్షుల ప్రమాణ స్వీకారం బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ సీతం రాజు సుధాకర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఒకటో నెంబర్ క్లస్టర్ ఇన్‌ఛార్జిగా షేక్‌జుబేర్, కో-క్లస్టర్ ఓంకార్ సాయివిశాల్, 2వ క్లస్టర్ దాసన్న సత్యనారాయణ, కో క్లస్టర్ మండపాటి వెంకట సత్యభవాని, 3వ క్లస్టర్ పుక్కల రాజేశ్వరి, కో క్లస్టర్ వేణు యానగి, 4వక్లస్టర్ విల్లూరి తిరుమలదేవి, కో క్లస్టర్ బంటుపల్లి శ్రీనివాసరావు, 5వ క్లస్టర్ విల్లూరి భాస్కరరావు, కో క్లస్టర్ మున్నం బాలాజీ, 6వ వాసుపల్లి దానయ్య, కో క్లస్టర్ ఎం.సునీత, 7వ క్లస్టర్ కేదారి లక్ష్మి, కో క్లస్టర్ పెనుమల్ల వెంకట రామారెడ్డి, 8వ క్లస్టర్ బంగారు రవిశంకర్, కో క్లస్టర్ కొండ చిన్న, 9వ క్లస్టర్ పోలిపల్లి జ్యోతి, కో క్లస్టర్ పెంటపల్లి సత్యనారాయణ, 10వ క్లస్టర్ ఉరికిటి నారాయణరావు, వెంకటేశ్వర్లు కో క్లస్టర్ రావి వెంకటేశ్వర్లు, 11వ క్లస్టర్ వానపల్లి గాయత్రి ఫణి కుమారి, కో క్లస్టర్ పల్లా నగేష్, 12వ క్లస్టర్ గొలగాని వీరారావు, కో క్లస్టర్ పీతల పోలరావు ప్రమాణ స్వీకారం చేశారు.

వార్డు అధ్యక్షులుగా ...

27వ వార్డు అధ్యక్షుడిగా అల్లూరి సత్యనారాయణరెడ్డి, 29వ వార్డు కందిపిల్లి సతీష్‌కుమార్, 30వ వార్డు డోకర రమణ, 31 వార్డు వెంకట సత్యనవీన్, 32వ వార్డు దాసరి దుర్గారెడ్డి, 33వ వార్డుకు కర్రి నీలకంఠంరావు, 34వ వార్డు వాసుపల్లి రామ్‌కుమార్, 35వ వార్డు బుచ్చా రాముర్రెడ్డి, 36వ వార్డు కోడూరు శివయ్య, 37వ వార్డుకు పిల్ల తాతయ్యలు, 38వ వార్డుకు మజ్జి త్రినాధరావు, 39వ వార్డుకు మైలపల్లి శ్రీనివాసరావు, 41వ వార్డుకు ఐతి మధుబాబు అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

కొనసాగిన కాఫీ కార్మికుల సమ్మె

సమ్మె చేస్తున్న కాఫీ కార్మికులు

ప్రజాశక్తి-పాడేరు:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాఫీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 7వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు, సంఘం గౌరవ అధ్యక్షులు లింగేరి.సుందరరావు మాట్లాడుతూ, సంస్థను కాపాడుకోవాలనే ఆలోచన యాజమాన్యానికి లేదని కేవలం రోజు వారీ కూలి రేట్లు, పండ్ల సేకరణ రేట్లు పెంచి చేతులు దులుపుకొనే పనిచేస్తుందన్నారు. సంస్థను స్థాపించి 50 సంవత్సరాలు పైబడిందన్నారు, వివిధ స్థాయిలో ఉన్న సిబ్బంది రిటైర్మెంట్ అయినప్పటికీ ఏ ఒక్క పోస్టు నియమించక పోగా క్షేత్ర స్థాయిలో లేని పోస్టులు(హెల్పర్స్ పేరుతో) సృష్టించి తోటలలో పనులు చేయించి వారి ద్వారా సంస్థలో వచ్చే ఆదాయం అధికారుల జేబులో వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్స్ కాంతమ్మ, సత్యనారాయణ, సుందర్ కుమార్, కన్ననాద్, వసంత, వరలక్ష్మి, అప్పలమ్మ, లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.